కులవృత్తుల అభివృద్ధికి కేసీఆర్ కృషి

- మాస్టర్ ప్లాన్‌ను పట్టణానికే పరిమితం చేశాం
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- నర్సింగపూర్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం
- పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్, జనవరి 31: తెలంగాణలో అన్ని కుల వృత్తుల అభివృద్ధికి రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. నర్సింగాపూర్ గ్రామం లో బుధవారం ఎస్‌డీఎఫ్ నిధులు రూ.2.50 లక్షలతో విశ్వబ్రాహ్మణ సంఘం, ఎల్లమ్మ ఆలయం వద్ద సీడీపీ నిధులు రూ.6.50 లక్షలతో నిర్మించిన గౌడ సంఘ నూతన భవనాలను జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హరితహారంలో భాగంగా ఈత, తాటి, గిరకతాటి మొక లు నాటి గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చామన్నారు. గ్రామంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. నర్సింగపూర్ గ్రామంతోపాటు జగిత్యాల చుట్టు పక్కనున్న గ్రామాలను మాస్టర్ ప్లాన్ నుంచి తొలగించామని, జగిత్యాల పట్టణానికి మాత్రమే మాస్టర్ ప్లాన్‌ను పరిమితం చేశామన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చెట్టు పన్ను రద్దు చేశారని గుర్తు చేశారు. ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి పడ్డ గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచామన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ, దళిత కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, ప్రజాప్రతినిధులు సరోజన-మల్లారెడ్డి, మహేశ్, చంద్రయ్య, నాయకులు తిరుపతి గౌడ్, మల్లేశం, రాజిరెడ్డి, గంగారాం, హరీశ్, లక్ష్మణ్, వేణురావు, సురేందర్, నరేశ్, మహిపాల్, రాధాకిషన్, వంశీ, శంకర్, ఏఈ రాజమల్లయ్య, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

సారంగాపూర్, జనవరి 30: లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బండ రాజం అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. కార్యక్రమంలో విండో చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి, నాయకులు మల్లేశం, మల్లయ్య, ఉపేందర్, రాజేశ్, శేఖర్, శంకర్, గంగాధర్, రాజ్యం పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణంపై సర్వే

రాయికల్, జనవరి 31 : జగన్నాథ్‌పూర్-బోర్నపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం అధికారులు బుధవారం సర్వే నిర్వహించారు. బ్రిడ్జి నిర్మాణానికి కొలతలు, అయ్యే ఖర్చును అంచనా వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ, మాజీ సర్పంచ్ భీమ్, పంచాయతీరాజ్ అధికారులు మిగిలింద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

5న ఉద్యోగ మేళా

మెట్‌పల్లి, జనవరి 31 : పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఈ నెల 5న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ పూర్తైన, మూడో సంవత్సరం చదువుతున్న యువత పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఐసీఐసీఐ, యాక్సిస్, యెస్, యూనిటీ బ్యాంకుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బ్రాంచులు, వివిధ కంపెనీల్లో ఉద్యోగాల భర్తీకి ఈ ఉద్యోగ మేళా నిర్వహిస్తామని, ఆసక్తి గల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టాలెంట్ టెస్ట్‌కు స్పందన

మెట్‌పల్లి, జనవరి 31: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన 2వ డివిజన్ స్థాయి టాలెంట్ టెస్ట్‌కు స్పందన లభించింది. మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల నుంచి 600 మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌కు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఫలితాలను ఫిబ్రవరి 1న వెల్లడించి, ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తామని పేర్కొన్నారు.

నిధులు మంజూరు

కథలాపూర్, జనవరి 31 : పోసానిపేటలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద బోరుబావి కోసం జడ్పీ నిధులు రూ. 1.25 లక్షలు మంజూరు కాగా ప్రొసీడింగ్ కాపీని బుధవారం జడ్పీటీసీ భూమయ్య గ్రామస్తులకు అందించారు. సర్పంచ్ ఎంజీ రెడ్డి, ఎంపీటీసీ రమేశ్, నాయకు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

కొడిమ్యాల, జనవరి 31: హిమ్మత్‌రావుపేటలో మండల వ్యవసాయాధికారి జ్యోతి వరి పంటను పరిశీలించారు. వరిలో మొగి పురుగు, జింకు లోపాలను గుర్తించారు. నివారణకు మందులు వాడాలని రైతులకు సూచించారు. సర్పంచ్ కృష్ణారావు, విండో చైర్మన్ రాజేందర్, డైరెక్టర్ వేణుగోపాల్ రావు, ఏఈవో గ్రీష్మ తదితరులున్నారు.

పెండింగ్ చలాన్ల చెల్లింపు గడువు పొడిగింపు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 31 : పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపు గడువును ఈ నెల 15 వరకు పొడిగించినట్లు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయితీతో ట్రాఫిక్ చలాన్ల గడువు జనవరి 31తో ముగియగా, మరో 15 రోజుల పాటు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

ఎగ్జిబిషన్, సర్కస్ నిర్వహణకు టెండర్లు

జగిత్యాల రూరల్, జనవరి31: జగిత్యాలలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించిన సర్వేనంబర్ 171లోని రెండెకరాల భూమిలో ఎగ్జిబిషన్, సర్కస్ నిర్వహణకు బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయకమిషనర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో టెండర్లు నిర్వహించినట్లు ఆలయ ఈవో వేణుగోపాల్ పేర్కొన్నారు. టెండర్ రూ. 18,00,5005 రావడంతో లాభదాయకం కాదని భావించి ఉప కమిషనర్ వరంగల్, పర్యవేక్షకుల ఆదేశాల మేరకు టెండర్ వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, జనవరి 31 : మల్యాల సబ్‌స్టేషన్ పరిధిలో 33/11 కేవీ విద్యుత్‌లైన్ల మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందని ఏడీఈఈ బాలలింగం తెలిపారు. మల్యాల, ముత్యంపేట, రాజారాం, నూకపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

క్యాన్సర్ బాధితుడికి ఫేస్‌బుక్ మిత్రుల సాయం

ధర్మపురి, జనవరి 31: ఫేస్‌బుక్ మిత్రుల ఔదార్యం ఎల్లలుదాటింది. కర్ణాటకలోని బల్లారికి చెందిన మహ్మద్ రఫీక్ క్యాన్సర్‌తో బాధపడుతుండగా వైద్యానికి డబ్బులు లేకపోవడంతో సాయం కోసం ఆ కుటుంబం ఎదురుచూస్తోంది. అక్కడి మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేనికుంట రమేశ్ రఫీక్ కుటుంబ దీనస్థితిని ఫేస్‌బుక్‌లో పోస్టు చేశాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు రూ.1.17లక్షలు రఫీక్ కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలో వేశారు.

నర్సింగ్‌లో మెట్‌పల్లి వాసి ప్రతిభ

మారుతీనగర్, జనవరి 31: ఆగస్టులో నిర్వహించిన స్టాఫ్ నర్సింగ్ పరీక్షల్లో మెట్‌పల్లికి చెందిన జెట్టి లాస్య రాష్ట్రంలో 6వ ర్యాంక్, బాసర జోన్‌లో మొదటి ర్యాంక్ సాధించింది. బుధవారం ఎల్బీ స్టేడియంలో తెలంగాణ వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నర్సింగ్ ఆఫీసర్‌గా సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని పొందారు.

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మారుతీనగర్, జనవరి 31: జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో మెట్‌పల్లి పూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపగా బుధవారం ప్రిన్సిపాల్ పల్లవి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నాలుగేసి బంగారు, వెండి, రజత పతకాలను సాధించిన విద్యార్థులను కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ప్రశాంత్ అభినందించి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

వరి పొలం ధ్వంసంపై ఫిర్యాదు

కొడిమ్యాల, జనవరి 31 : గంగారాంతండాలో వరి పొలాన్ని ధ్వంసం చేయడంపై బాధిత రైతు మంగు బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ అర్జ రాజు తెలిపారు. మంగుకు 30 గుంటల పొలం ఉందని, జనవరి 28న గ్రామానికి చెందిన వ్యక్తి గడ్డి మందు స్ప్రే చేయడం ద్వారా వరి పొలం పూర్తిగా ధ్వంసమైనట్లు ఫిర్యాదులో పేర్కొనట్లు తెలిపారు.

కరాటే పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ

జగిత్యాల, జనవరి 31: శివ వీధిలోని అల్ఫోర్స్ స్కూల్ విద్యార్థికి జాతీయ కరాటే పోటీలో రజత పతకం సాధించినట్లు అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు. ఇటీవల మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆల్ ఇండియా ఆల్ స్టైల్ కరాటే చాంపియన్ షిప్‌లో అండర్ 14 బాలుర విభాగంలో శివచరణ్ తేజ రజత పతకం కైవసం చేసుకున్నాడన్నారు. బుధవారం విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక

జగిత్యాల, జనవరి 31: జ్యోతి హై స్కూల్‌కు చెందిన విద్యార్థి గౌతమ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ మేడ్చల్- మల్కాజ్‌గిరి డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 67వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ అండర్ 14 విభాగంలో రజత పతకం సాధించాడు. ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీకి ఎంపికయ్యాడు. బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ హరిచరణ్ రావు, విద్యార్థి తండ్రి, తెలంగాణ స్టేట్ పోలీస్ ట్రైనింగ్ అకాడమీ కరీంనగర్ సీఐ వేణుగోపాలరావు సత్కరించారు.

క్రికెట్ టీంకు టీ షర్టుల పంపిణీ

కొడిమ్యాల, జనవరి 31 : మండల కేంద్రంలోని రాయల్ క్రికెట్ టీం సభ్యులకు గ్రామానికి చెందిన అమెరికాలో స్థిరపడిన గుజ్జుల ప్రవీణ్ బుధవారం రూ.15 వేల విలువైన టీషర్ట్‌లను అందజేశారు. ఇక్కడ క్రీడాకారులు మోహనాచారి, లక్ష్మణ్, సురేందర్‌రెడ్డి, రాకేశ్, లింగయ్య, డేవిడ్ సన్, మహేశ్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్

పెగడపల్లి, జనవరి 31: మద్దులపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

కథలాపూర్, జనవరి 31 : బొమ్మెన గ్రామానికి చెందిన పొడేటి పాల్‌ను కులం పేరుతో దూషించిన ఘటనపై మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తక్కళ్లపెల్లి శివారులోని వ్యవసాయ భూమి వద్దకు డీఎస్పీ వెళ్లి సాక్షులను విచారించారు. ఎస్ఐ కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన

కోరుట్ల, జనవరి 31: పట్టణంలోని లిటిల్ జీనియస్ పాఠశాలలో బుధవారం మమత దవాఖానలోని స్త్రీ వైద్య నిపుణురాలు మధుశ్రీ సంతోష్ సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ బండి మహాదేవు, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, అధ్యాపకులు వనజ, రాజు పాల్గొన్నారు.

అంబేద్కర్, వివేకానంద విగ్రహావిష్కరణ

కథలాపూర్, జనవరి 31: తుర్తిలో అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాలను బుధవారం ఎంపీపీ రేవతి, జడ్పీటీసీ భూమయ్య ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ శేఖర్, వార్డు సభ్యుల పదవీకాలం ఐదేళ్లు పూర్తయినందున శాలువాలతో సన్మానించారు. వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, సర్పంచులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఇబ్రహీంపట్నం, జనవరి 31 : వేములకుర్తి శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు బుధవారం రాత్రి ఎస్ఐ ఉమాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు.

కలిసి ఉంటేనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- కొడిమ్యాల, మల్యాలలో పర్యటన

కొడిమ్యాల, జనవరి 31: అందరూ కలిసి ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం కొండాపూర్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన జీపీ భవనాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. అనంతరం సర్పంచ్ సామంతుల ప్రభాకర్ ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులను శాలువాతో సత్కరించారు. ఇక్కడ ఎంపీపీ స్వర్ణలత, జడ్పీటీసీ ప్రశాంతి, ఎంపీటీసీ రాజేశ్వరి -రాజేందర్, ఉప సర్పంచ్ రమేశ్, నాయకులు రాజుకుమార్, నారాయణగౌడ్, జీవన్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, మల్లేశం ఉన్నారు.

నూతన భవనాలు ప్రారంభం

మల్యాల, జనవరి 31 : రూ. 60 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన పలు కార్యాలయ భవనాలను ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం ప్రారంభించారు. లంబాడిపల్లి, సర్వాపూర్‌లో గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ముత్యంపేటలో పల్లె వైద్య ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించారు. మల్యాలలో పద్మశాలీ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని మల్యాల ఎంపీపీ విమలతో కలిసి ఆవిష్కరించారు. నూకపల్లి ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని దళిత సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మల్యాలకు చెందిన అల్లూరి నర్సింహారెడ్డి ఇటీవల మృతి చెందగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ ఎంపీడీవో వెంకటేశం, ఎంఈవో శ్రీనివాస్, మండల వైద్యాధికారి మౌనిక, సర్పంచులు సుదర్శన్, గంగమ్మ, తిరుపతి, తిరుపతిరెడ్డి సరోజన, ఎంపీటీసీ రేణుక, సహకార సంఘం అధ్యక్షుడు రాంలింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మల్యాల : లంబాడిపల్లిలో జీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మెట్‌పల్లి రూరల్ : మెట్లచిట్టాపూర్‌లో మహిళలకు కుట్టు మిషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

స్వయం ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మెట్లచిట్టాపూర్‌లో జ్యూట్ బ్యాగ్ కుట్టు మిషన్ల పంపిణీ

మెట్‌పల్లి రూరల్, జనవరి 31: స్వయం ఉపాధి పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామానికి చెందిన మహిళలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 18 జ్యూట్ బ్యాగ్ కుట్టు మిషన్లను బుధవారం పంపిణీ చేశారు. గ్రామీణ మహిళలు వివిధ రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. కుట్టుమిషన్ల సహాయంతో జూట్ బ్యాగులను తయారు చేస్తూ ఉపాధి పొందాలని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, సర్పంచ్ బద్దం శేఖర్, ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, కార్యదర్శి దివ్య, సదిరం గంగాధర్, సుంకెట గంగాధర్, కుంట లక్పతి, మహిళలు పాల్గొన్నారు.

చౌలమద్ది గ్రామంలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల ఆవిష్కరించారు. ఇక్కడ గడ్డం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ

మేడిపల్లి గ్రామంలో శ్రీ మడేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ బుధవారం భూమిపూజ చేశారు. రూ. 12 లక్షల సీజీఎఫ్ నిధులతో చేపట్టనున్న ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇక్కడ ఎంపీపీ మారు సాయిరెడ్డి, సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు తీగల లింగారెడ్డి, పింజరి బొర్రయ్య తదితరులున్నారు.

నాగులపేటలో బుద్ధుడి విగ్రహావిష్కరణ

కోరుట్ల రూరల్, జనవరి 31: నాగులపేట గ్రామంలో ఏర్పాటు చేసిన గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. అంతకు ముందు ఆయనను గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారి శెట్టి రాజేశ్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖయ్యూం, నాయకులు బొదుగం సుధాకర్, కాటిపెల్లి గంగారెడ్డి, నారాయణరెడ్డి, ఆరె రాజగంగారాం, కుంట రవి, జక్కుల మల్లేశ్, జీవన్‌రెడ్డి సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులు

మల్యాల, జనవరి 31 : మండల వ్యాప్తంగా 19 జీపీల సర్పంచుల పదవీకాలం పూర్తవడంతో ప్రత్యేకాధికారులను నియమించారు. మల్యాల ప్రత్యేకాధికారిగా తహసీల్దార్ మునీందర్, ముత్యంపేటకు ఎంపీడీవో వెంకటేశం, తాటిపల్లికి ఎంపీవో వాసవి, తక్కళ్లపల్లికి ఎంఈవో శ్రీనివాస్, లంబాడిపల్లికి ఏవో చంద్రదీపక్, మద్దుట్లకు పశువైద్యాధికారి రాజ్‌కుమార్, పోతారంనకు పీఆర్ ఏఈఈ జ్ఞానేశ్వర్, మానాలకు పీఆర్ ఏఈఈ ఇబ్రహీం మునావర్, రాంపూర్‌కు నాయబ్ తహసీల్దార్ నీత, రామన్నపేటకు ఏఎస్‌వో శిరీష, నూకపల్లికి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజశ్రీ, బల్వంతాపూర్‌కు ఏఈవో మంజుల, మ్యాడంపల్లికి పీహెచ్‌సీ సూపర్ వైజర్ సునంద, గొల్లపల్లెకు పీఆర్ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, గుడిపేటకు రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ వినయ్, ఓగులాపూర్‌కు ఏఈవో కారుణ్యకుమార్, సర్వాపూర్‌కు ఏఈవో ప్రశాంత్, గొర్రెగుండంకు పీఆర్ జూనియర్ అసిస్టెంట్ మోహన్, రాజారాంకు ఏఈవో శ్రీనివాస్‌ను నియమించినట్లు ఎంపీడీవో వెంకటేశం వెల్లడించారు.

పెగడపల్లి మండలంలో..

పెగడపల్లి, జనవరి 31: మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపీడీవో పుల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెగడపల్లికి ఎంపీడీవో పుల్లయ్య, సుద్దపల్లికి తహసీల్దార్ ఫారూఖ్, ఐతుపల్లికి ఎంపీవో మహేందర్, లింగాపూర్‌కు సూపరింటెండెంట్ చక్రధర్‌గౌడ్, నామాపూర్‌కు డీటీ విష్ణువర్ధన్, నంచర్లకు పీఆర్ ఏఈ శంషేర్ అలీ, మద్దులపల్లికి హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, నందగిరికి ఇరిగేషన్ ఏఈ కీర్తిమారెడ్డి, వెంగళాయిపేటకు ఫారెస్ట్ అధికారి పద్మను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. రాములపల్లికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ మహేశ్వరి, ఆరపల్లికి సూపర్‌వైజర్ సుబద్ర, ఎల్లాపూర్‌కు ఏఈవో నవీద్, దోమలకుంటకు ఏఈవో మల్లేశం, ల్యాగలమర్రికి ఏఈవో సరోజ, ఏడుమోటలపల్లికి పీఆర్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, రాజారాంపల్లికి రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, కీచులాటపల్లికి ఆర్ఐ శ్రీనివాస్, దేవికొండకు జూనియర్ అసిస్టెంట్ మహేందర్, నర్సింహునిపేటకు జూనియర్ అసిస్టెంట్ మనీశ్‌కుమార్, రాంభధునిపల్లికి ఆర్ఐ అనిల్, మ్యాకవెంకయ్యపల్లికి హాస్టల్ వార్డెన్ స్వామి, శాలపల్లికి టైపిస్ట్ తిరుపతిని నియమించినట్లు వివరించారు. వీరంతా ఈ నెల 2 నుంచి వారికి కేటాయించిన గ్రామాల్లో విధుల్లో చేరాలని సూచించారు.

ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం

ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, జనవరి 31: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. బుధవారం బుగ్గారం మండలం సిరికొండలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని సర్పంచ్ దివ్యతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్, అశోక్‌రావు, రవీందర్ పాల్గొన్నారు.

జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న విప్

సర్పంచులకు సన్మానం

పెగడపల్లి: మండల పరిషత్‌లో సర్పంచులను సన్మానిస్తున్న అధికారులు

పెగడపల్లి, జనవరి 31: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచులు, ఉప సర్పంచులకు మండల పరిషత్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. సర్పంచులు తమ ఐదు సంవత్సరాల పదవీ కాలం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వం, అప్పటి మంత్రి ఈశ్వర్ సహకారంతో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఎంపీపీ శోభ, జడ్పీటీసీ రాజేందర్‌రావు, ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీవో మహేందర్, సూపరింటెండెంట్ చక్రధర్, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, సర్పంచ్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజేశ్వర్‌రావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

మల్లాపూర్, జనవరి 31: పాతదాంరాజ్‌పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవీకాలం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, గ్రామాధికారులు, పంచాయతీ కార్మికులను సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఇక్కడ ఎంపీటీసీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, జనవరి 31: మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో బుధవారం సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఆయా కార్యదర్శులు శాలువాలతో సన్మానించారు. వెల్లుల్ల, చౌలమద్ది, జగ్గసాగర్, మెట్లచిట్టాపూర్ తదితర పంచాయతీల పాలకవర్గాలకు సన్మానం చేశారు.

రేచపల్లిలో సిబ్బందికి సన్మానం

సారంగాపూర్, జనవరి 31: రేచపల్లిలో సర్పంచ్ ఎడమల జయ-లక్ష్మారెడ్డి దంపతులు ఉప సర్పంచ్ రాజేశం, పంచాయతీ సిబ్బంది, వార్డ్ మెంబర్స్, కోఆప్షన్ సభ్యులు, సిబ్బందిని బుధవారం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అభివృద్ధికి సహకరించిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బందికి, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

మల్లాపూర్: పాతదాంరాజ్‌పల్లి లో సన్మాన కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు

మౌలిక వసతుల కల్పనకు కృషి అభినందనీయం

జగిత్యాల రూరల్, జనవరి 31: గుల్లపేట ప్రభుత్వ పాఠశాలలో మౌలి వసతుల కల్పనకు గ్రామస్తులు కృషి చేయడం అభినందనీయ మని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం గుల్లపేట ప్రాథమిక పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి పాఠశాలకు బహూకరించగా ఎమ్మెల్సీ ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్, రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం, ఉపాధ్యాయుల పోస్టుల మంజ